News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :185 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# డిఫెన్స్ కారిడార్‌కు ఆమోదమివ్వండి

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు జితేందర్‌రెడ్డి విజ్ఞప్తి

- యూపీ, తమిళనాడు తరహాలో రక్షణ--ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని వినతి
- హైదరాబాద్‌లో 1,500కు పైగా రక్షణ, ఏరోస్పేస్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు
- ప్రతిపాదనను పరిశీలిస్తామని రాజ్‌నాథ్‌సింగ్ హామీ

.. వివరాలు 2లో



హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా అధికారికంగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఏ.పి. జితేందర్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. న్యూఢిల్లీలోని రక్షణ మంత్రి అధికారిక నివాసంలో ఖమ్మం ఎంపీ ఆర్. రఘురామ్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌లతో కలిసి ఆయన సోమవారం భేటీ అయ్యారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న రక్షణ కారిడార్ల తరహాలోనే తెలంగాణకు కూడా డిఫెన్స్‌కారిడార్ కేటాయించాలని గతంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి తీసుకెళ్లారు.

- న్యూఢిల్లీ, ఆగస్టు 10



ప్రతి పేద కుటుంబానికీ సొంతింటి కల నెరవేరుస్తాం

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొని సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు గూడూరు గ్రామంలోని గృహాలను పరిశీలించిన మంత్రులు, లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో సంక్షేమ ఫలాలను పేదల ఇంటింటికీ అందిస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, పేద పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయంతో పాటు విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచామని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల్లో నిలిచిపోయిన 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ గృహనిర్మాణ పథకంలో భాగంగా మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నామని, తర్వాతి విడతల్లోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

- హనుమకొండ, ఆగస్టు 10

2



# తెలంగాణలో ముగిసిన ‘సర్’ ప్రక్రియ

73.95 లక్షల ఓట్లు తొలగించినట్లు సమాచారం

2

# క్లీన్ ఎనర్జీ గ్లోబల్ హబ్‌గా తెలంగాణ



- కాలిఫోర్నియా అనుభవాలతో రాష్ట్రంలో ఇంధన విప్లవం
- అమెరికా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2



# వానలు కురవాలని వరుణుడికి మహాయాగం

- నాగార్జునసాగర్ తీరాన మహా వరుణ యాగం
- సతీసమేతంగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- 11 హోమగుండాలు.. 108 మంది రుత్వికులతో వైదిక క్రతువు
- పూర్ణాహుతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి దంపతులు
- జలాశయాలు నిండాలి.. పంటలు పండాలంటూ సంకల్పం

2

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, జలాశయాలు నిండి రైతు సంక్షేమం వర్ధిల్లాలనే ఆకాంక్షతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ‘మహా వరుణ యాగం’ సోమవారం వైభవంగా ముగిసింది. నాగార్జున సాగర్ సమీపంలోని కృష్ణా తీరంలో ఉన్న విజయ విహార్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పవిత్ర వైదిక క్రతువు పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన సతీమణితో కలిసి పాల్గొన్నారు.

# ట్రైబ్యునళ్ల సంస్కరణలకు లోక్‌సభ పచ్చజెండా

- విపక్షాల ఆందోళనల మధ్య బిల్లుకు ఆమోదం

4



# పోలవరం తొలిదశకు కేంద్రం ఆమోదం

సవరించిన అంచనా వ్యయం రూ.30,436.95 కోట్లు

4




# అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్టంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

4

- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటీఆర్ వెల్లడి

3





# తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

సాగునీటి సమస్యను తీర్చండి

మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

3



# ఇంటింటా త్రివర్ణం రెపరెపలాడాలి

- ‘హర్ ఘర్ తిరంగా’లో ఉత్సాహంగా పాల్గొనండి
- దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- వికసిత భారత్ సంకల్పాన్ని చాటుదామన్న ప్రధాని
- క్విట్ ఇండియా ఉద్యమ వీరుల త్యాగాలకు నివాళి

4



# ముగిసిన 'సర్' ప్రక్రియ

**73.95 లక్షల ఓట్లు తొలగించినట్లు సమాచారం**

**2.64 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి**

**రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం నమోదు**

**హైదరాబాద్, ఆగస్టు 10:** తెలంగాణలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ 'సర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 2,64,30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయింది. ఈ ప్రక్రియలో 73,95,954 మంది ఓటర్ల పేర్లు తొలగించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 78.14 శాతంగా నమోదైంది. జిల్లాల వారీగా పరిశీలిస్తే యాదాద్రి భువనగిరి జిల్లా 94.30 శాతం డిజిటలైజేషన్‌తో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. మెదక్ జిల్లాలో 90.54 శాతం, సూర్యాపేటలో 90.43 శాతం ప్రక్రియ పూర్తయింది. జగిత్యాలలో 89.60 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. మరోవైపు హైదరాబాద్ జిల్లా డిజిటలైజేషన్‌లో రాష్ట్రంలో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాద్‌లో 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం నమోదైంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు రెండుసార్లు గడువు పొడిగించినప్పటికీ ఆశించిన స్థాయిలో డిజిటలైజేషన్ పెరగకపోవడం గమనార్హం. 'సర్' ప్రక్రియ పూర్తయిన విషయాన్ని ఈ నెల 12న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అనంతరం ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ముసాయిదా జాబితాపై నెల రోజులపాటు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించనున్నారు. వాటి పరిశీలన, పరిష్కారం అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు సమాచారం.

# క్లీన్ ఎనర్జీ గ్లోబల్ హబ్‌గా తెలంగాణ

**పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యం**

**2030 నాటికి దేశంలో 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యం**

**గ్రిడ్ ఆధునీకరణ.. బ్యాటరీ నిల్వ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి**

**కాలిఫోర్నియా అనుభవాలతో రాష్ట్రంలో ఇంధన విప్లవం**

**అమెరికా పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఆగస్ట్ 10:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధ యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీలోని గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని 'ఇండియా ఎనర్జీ ,క్లైమేట్ సెంటర్' ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగాన గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్ ప్రణాళికలపై లోతుగా చర్చించారు. భారతదేశం నిర్దేశించుకున్న 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ సామర్థ్యాన్ని అందుకునేందుకు అవసరమైన వ్యూహాలు, తగ్గుతున్న శుద్ధ సాంకేతికత ఖర్చులు తెచ్చిపెడుతున్న నూతన అవకాశాలను ఈ సమావేశంలో పరిశీలించారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల సమన్వయం , సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన మార్గాలపై పరిశోధకులు, అధికారులతో డిప్యూటీ సీఎం విస్తృతంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన వినూత్న పునరుత్పాదక ఇంధన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానం ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా ఇతర పునరుత్పాదక సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోలార్ ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టడం, పీఎం-కుసుమ్ పథకం ద్వారా అన్నదాతలకు స్వచ్ఛ ఇంధనాన్ని అందించడం వంటి ప్రజాకేంద్రిత నమూనాలు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నాయి. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్-టెక్ పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు.సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా రాష్ట్ర ఇంధన రంగానుభవాలను ఉపయోగించుకుని తెలంగాణలో సరికొత్త ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. విద్యుత్, రవాణా, పారిశ్రామిక , వాతావరణ స్థిరత్వ రంగాలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టడం, విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఇంధన భద్రతను, ఆర్థిక పోటీతత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు యూసీ బర్క్లీ ప్రతినిధులతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.



# వానలు కురవాలని.. వరుణుడికి మహాయాగం

- నాగార్జునసాగర్ తీరాన యాగం
- సతీసమేతంగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- 11 హోమగుండాలు.. 108 మంది రుత్విక్కులతో వైదిక క్రతువు
- పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం దంపతులు
- జలాశయాలు నిండాలి.. వంటలు పండాలంటూ సంకల్పం



**నాగార్జునసాగర్, ఆగస్టు 10:** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి.. కృష్ణా, గోదావరి నదులు పరవళ్లు తొక్కాలి.. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవాలి.. పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడాలి.. అన్నదాతల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం సోమవారం మహా వరుణ యాగాన్ని నిర్వహించింది. నాగార్జునసాగర్ సమీపంలోని కృష్ణా నదీ తీరాన విజయ విహార్ వేదికగా వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ క్రతువు శాస్త్రోక్తంగా సాగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగం ముగింపు సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ ఏడాది రుతుపవనాల పరిస్థితులు, వర్షపాతం తగ్గడం, జలాశయాల్లో నీటిమట్టాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం నేపథ్యంలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలన్న ఆకాంక్షతో ప్రభుత్వం వరుణ యాగానికి శ్రీకారం చుట్టింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు కూడా యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**11 హోమగుండాలు.. 108 మంది రుత్విక్కులు**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, రుత్విక్కుల ఆధ్వర్యంలో యాగాన్ని నిర్వహించారు. ఇందుకోసం విజయ విహార్ ప్రాంగణంలో ప్రత్యేకంగా 11 హోమగుండాలను ఏర్పాటు చేశారు. 108 మంది రుత్విక్కులు, వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య హోమాలు నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఉదయం నుంచి యాగ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

**సాగర్‌లో తగ్గిన జలమట్టం**

నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 145.65 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం సుమారు 518 అడుగుల వద్ద నీటిమట్టం కొనసాగుతున్నట్లు తెలిపారు. గత ఏడాది ఇదే సమయంలో జలాశయంలో నీటి నిల్వలు మెరుగ్గా ఉన్నాయని పేర్కొన్నారు.

**పల్లెలు పచ్చగా కళకళలాడాలని..**

వర్షాలు కురిసి కృష్ణా, గోదావరి నదులు జీవజలాలతో ప్రవహించాలని, ప్రాజెక్టులు, చెరువులు నిండాలని, సాగునీటికి కొరత లేకుండా రైతులు సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో మహా వరుణ యాగం నిర్వహించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కొండా సురేఖతోపాటు ప్రభుత్వ సలహాదారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- పేద కుటుంబానికీ సొంతింటి కల నెరవేరుస్తాం
- దశలవారీగా లబ్ధిదారులకు ఇండ్లు కేటాయిస్తాం
- ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం
- తొలి విడతలో 4.5 లక్షలు.. రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లు
- కులం, మతం, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి
- కమలాపూర్‌లో సుమారు 394 ఇళ్ల అందజేత



**హనుమకొండ, ఆగస్టు 10:** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను పేదల గడప వద్దకు తీసుకెళ్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొని సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడికి సొంతిల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అందుకే ఇల్లు లేని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద తొలి విడతలో 4.5 లక్షల ఇళ్లను, రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్ల మంజూరు కొనసాగుతుందని చెప్పారు. అర్హత ఉన్న ఏ ఒక్క పేద కుటుంబాన్నీ విస్మరించబోమని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో నిర్మాణాలు ప్రారంభించి అసంపూర్తిగా మిగిలిపోయిన సుమారు 35 వేల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి విడతలవారీగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కులం, మతం, రాజకీయ పార్టీ అనే తేడా ఉండదని పొంగులేటి స్పష్టం చేశారు. అర్హత ఒక్కటే ప్రామాణికమని, రాజకీయ వివక్షకు ఎలాంటి అవకాశం లేదన్నారు. ఇళ్లు నిర్మించి ఇవ్వడంతోనే ప్రభుత్వ బాధ్యత ముగిసిపోదని, లబ్ధిదారుల కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తామని చెప్పారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీతో పాటు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార, సౌందర్య సాధనాల చార్జీలను కూడా ప్రభుత్వం పెంచిందన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. "ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో ఆనందం చూడటమే మా లక్ష్యం. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా సొంతింటిని అందిస్తాం" అని పొంగులేటి స్పష్టం చేశారు. అంతకుముందు గూడూరు గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రులు పరిశీలించారు. లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఝాన్సీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌కు ఆమోదమివ్వండి

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు జితేందర్‌రెడ్డి విజ్ఞప్తి
- యూపీ, తమిళనాడు తరహాలో రక్షణ-ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని వినతి
- హైదరాబాద్‌లో 1,500కు పైగా రక్షణ, ఏరోస్పేస్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు
- ప్రతిపాదనను పరిశీలిస్తామని రాజ్‌నాథ్ హామీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 10:** హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వ రక్షణ, ఏరోస్పేస్ కారిడార్‌గా అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడులో ఇప్పటికే ఏర్పాటు చేసిన డిఫెన్స్ కారిడార్ల తరహాలో హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌కు కూడా గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సోమవారం జితేందర్‌రెడ్డి కలిశారు. ఆయన వెంట ఖమ్మం ఎంపీ ఆర్.రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో కేంద్రానికి చేసిన విజ్ఞప్తిని జితేందర్‌రెడ్డి మరోసారి రాజ్‌నాథ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు.

**రక్షణ రంగానికి హైదరాబాద్ కీలకం**


దేశంలోనే అతిపెద్ద రక్షణ, ఏరోస్పేస్ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటని జితేందర్‌రెడ్డి వివరించారు. నగరంలో డజనుకు పైగా ప్రధాన రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, వ్యూహాత్మక రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ప్రయోగశాలలు ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు 1,500కు పైగా ఏరోస్పేస్, రక్షణ రంగ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని వివరించారు. తెలంగాణలో రక్షణ, ఏరోస్పేస్ రంగ ఎగుమతులు 2025-26లో వందశాతం వృద్ధిని నమోదు చేశాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌కు కేంద్రం అధికారిక గుర్తింపు కల్పిస్తే ఈ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ప్రతిపాదిత కారిడార్‌తో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని జితేందర్‌రెడ్డి తెలిపారు. పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో పాటు అత్యాధునిక మౌలిక వసతుల కల్పన, పరిశ్రమల సామర్థ్య విస్తరణకు అవకాశం ఏర్పడుతుందన్నారు. కొత్త పెట్టుబడులు రావడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయని వివరించారు. దేశ రక్షణ సన్నద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు స్వదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీకి ఈ కారిడార్ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాల సాధనకు కూడా హైదరాబాద్-బెంగళూరు కారిడార్ గణనీయంగా దోహదపడుతుందని వివరించారు. తెలంగాణకు ఇప్పటికే ఉన్న రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమల అనుకూల వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవాలని జితేందర్‌రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు జితేందర్‌రెడ్డి తెలిపారు.



# స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం

**సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, ఆగస్ట్ 10:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గొప్ప ముందడుగని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయారని, ఇప్పుడు కొత్త కార్డులు ఇవ్వడంతో పాటు, స్మార్ట్ కార్డులు కూడా ఇవ్వబోతున్నామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15న జిల్లాలో పర్యటించనున్నారు. సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సీఎం పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా సోమవారం తారా డిగ్రీ కాలేజీలో హెలిప్యాడ్, అంబేద్కర్ స్టేడియంలో సభా స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చారని విమర్శించారు. కోటి 5 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్‌తో పని చేస్తోందని జగ్గారెడ్డి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన విషయమన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. సభని 50 వేల మందితో నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



## స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిన: సర్పంచ్ లకావత్ సైదులు!



**చింతలపాలెం:** రైతులు ఎదుర్కొంటున్న స్టాక్ వాటర్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా పి ఆర్ సిమెంట్ నుంచి క్రిష్టాపురం ఎక్స్ రోడ్ వరకు రోడ్డు కింద నుంచి స్టాక్ వాటర్ సులభంగా వెళ్లేందుకు పైపులు ఏర్పాటు చేశారు. దీంతో వర్షాలు, నీటి ప్రవాహం సమయంలో రైతుల పొలాల్లో నీరు నిలిచిపోకుండా సులభంగా వెళ్లే అవకాశం కలగనుంది. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని గౌరవ నీటిపారుదల మరియు సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత ఆర్‌డబి, ఈఈ, డిఈ, ఏఈఈ అధికారులతో పాటు ఎస్.కె.ఆర్ కన్స్ట్రక్షన్ మరియు ఎం.వి.ఆర్ కన్స్ట్రక్షన్ ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎస్ కె ఆర్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో రోడ్డు సంబంధిత పనులు, ఎం వి ఆర్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ పి కాలువ లైనింగ్‌కు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. అలాగే 4 బ్రిడ్జిలకు సంబంధించిన పనులు కూడా చేపడుతున్నారు. రైతులకు సాగునీరు సక్రమంగా అందడంతో పాటు, స్టాక్ వాటర్ కారణంగా పొలాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు కింద పైపులు ఏర్పాటు చేయడంతో నీటి ప్రవాహానికి మార్గం సుగమం కానుంది. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చిరు వ్యాపారులకు రోటరీ 'చిరు' చేయూత...

- 50 మంది చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ...
- బడుగు, బలహీన వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం: రోటరీ అధ్యక్షుడు షేక్ అజీమ్...




**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 10,**భద్రాచలం: రోడ్ల పక్కన చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న వారికి భద్రాచలం రోటరీ క్లబ్ చేయూతనందించింది. ఎండ, వాన నుంచి రక్షణతో పాటు వ్యాపారానికి ఉపయోగపడేలా 50 మంది చిరు వ్యాపారులకు సోమవారం 50 గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు షేక్ అజీమ్ మాట్లాడుతూ.. గత 29 ఏళ్లుగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ ఏడాది సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు నేరుగా ప్రయోజనం చేకూరే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కుటుంబ పోషణకు ఉపయోగపడేలా కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు తదితరాలను అందించడంతో పాటు అవసరమైన వారికి వివిధ రకాల సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సెప్టెంబర్‌లో 120 సైకిళ్ల పంపిణీ ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు సెప్టెంబర్‌లో 120 సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు అజీమ్ వెల్లడించారు. విద్యార్థినులు పాఠశాలలకు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఏడాది పొడవునా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సేవా రంగాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వాధ్యక్షులు యశోద రాంబాబు, కటుకూరి ప్రభాకర్ గుప్తా, రొటేరియన్లు చలపతి, కొండవీటి సందీప్, కార్యదర్శి పాపినేని రాజేష్, ట్రెజరర్ కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం లో

21వార్డు. నల్లకుంట ప్రాథమిక పాఠశాల బూతు నెంబర్ 233.243. నందు ౦ఱతీ. గత రెండు నెలల నుంచి కొనసాగి ఈరోజు చివరి రోజున.

దీశ్రీశీ. లు. శాంతమ్మ. మహేష్.వీరిఆధ్వర్యంలో. రెండు నెలల నుంచి ఎస్ఆర్ఐ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి డబ్బులు నేటివి చనిపోయిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తొలగించి ఓట్లు ఉన్న వారిని ఓట్లు ఉండేటట్టుగా క్షుణ్ణంగా క్లియర్ కట్టుగా చేయడం జరిగినది.

ఈ రెండు నెలలు వీరి పర్యవేక్షణలో వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేశు దగ్గరుండి ఓటర్లను ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షణలో ఈ రోజుకి పూర్తి చేయడం జరిగినది ఎందుకు వీరి వెంబడి సహకరించిన వాడు బూతు ఎశ్రీఖ. లు. చాకలి రాజు చిన్ని కృష్ణ గణేష్. వీరందరి సహకారంతో ాతీఱ. పూర్తి చేయడం జరిగినది అందుకు మీరు అందరికీ వాడు కౌన్సిలర్ గా వాడు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ముందుండి నడిపించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోనుపాడు. రసీదు. బస్ మియా. చిన్ని కృష్ణ. యశ్వంత్ .గణేష్. పాల్గొని ఈరోజు కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది

# మిర్యాలగూడలో భారీ ఎత్తున సిపిఐ ప్రచార యాత్ర

**నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాదయాత్రలో ప్రచార యాత్రలో. భాగంగా మిర్యాలగూడ పట్టణంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేయడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్రంలో బిజెపి పాలన అస్తవ్యస్తంగావటంతో సిపిఐ పార్టీ ప్రజా పోరాటాల వైపు ప్రజలని మమేకం చేసింది పాదయాత్రలు ప్రచార జాతాలు కొనసాగిస్తున్నామని వారన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం వలన అన్ని వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ఇవ్వాల స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయకుండా భారతదేశంలో రైతులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో బిజెపి ప్రభుత్వం చెప్పాలని సందర్భంగా వారు అన్నారు రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కూడా కల్పించలేకుండా పోతుందని వెంటనే చట్టబద్ధత కల్పించాలని వారన్నారు రైతులు పొలంలో చల్లి ఎరువుల ధరలు ఒక బస్తాకు 800 రూపాయల నుండి 600 రూపాయల వరకు ధర.పెరిగిందని దానివలన రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి అవుపడుతుందని వారన్నారు ఒకవైపు ఈ దేశానికి రైతు వెన్నుముకని రైతు ఏడిస్తేనే రాజ్యం ఏడుస్తుందని ప్రగల్భాలు చెప్పే నాయకులు ఇవాళ రైతు పరిస్థితి ఆగమే గోచముగా ఉందని వారన్నారు ఒకవైపు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికుల బ్రతుకులతో




చలగాటాలాడుతుందని ఈ చట్టాల వలన కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగే విధంగా ఉన్నాయి తప్ప కార్మికులకు రైతులకు ఉపయోగపడే విధంగా లేవని వారన్నారు ఈ బీజేపీ ప్రభుత్వం వచ్చిన కానుండి అన్ని వర్గాల ప్రజలు కార్మికులు, రైతులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని వారు అన్నారు ఈ పాదయాత్రలు మండల కార్యదర్శిలు అంజనపల్లి రామలింగం జిల్లా యాదగిరి పోలేపల్లి విజయ్ కుమార్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ సాలె జగన్ ప్రజానాట్యమండలి నాయకులు వెన్నెల వెంకన్న కలకొండశ్రీను వంగూర్ శీను మహిళా సమైక్య నాయకురాలు దాసర్లదుర్గమ్మ ఎర్రబోతు పద్మ ఎస్కే షమీం డి శాంతి లింగంపల్లి సైదమ్మ జమ్ముల కోటయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారికి, నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారికి ఘన స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**అదిలాబాద్ జిల్లా సి.కే న్యూస్ ప్రతినిధి....**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (్రూజజ) రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారికి మరియు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గార్లకు ఆదిలాబాద్ బైపాస్ వద్ద బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు

ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ సెల్ విస్తృత సమావేశంలో పాల్గొనేందుకు కవ్వంపల్లి సత్యనారాయణ గారు ఆదిలాబాద్‌కు చేరుకున్న సందర్భంగా భారీ కాన్వాయ్ తో, బైపాస్ వద్ద అధిక సంఖ్యలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు మరియు నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు

# వికటించిన ఇంజక్షన్.. విద్యార్థిని మృతి



- ఆర్ఎంపీపై కేసు నమోదు..
- మద్యం సేవించి వైద్యం చేశాడని కుటుంబ సభ్యుల ఆరోపణ

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 10 2026:** ఆర్ఎంపీ వైద్యం అనంతరం ఓ విద్యార్థిని మృతి చెందిన విషాద ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామంలో చోటుచేసుకుంది. జలుబు, స్వల్ప జ్వరంతో బాధపడుతున్న 14 ఏళ్ల బాలికకు స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు ఇంజక్షన్ ఇచ్చిన అనంతరం రియాక్షన్ రావడంతో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

బస్వాపురం గ్రామానికి చెందిన చల్లా రమేష్--మౌనిక దంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తె చల్లా హిమశ్రీ (14) కొణిజర్లలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో హాస్టల్‌లో ఉంటూ 8వ తరగతి చదువుతోంది. కుమారుడు వెంకటరుషి కొణిజర్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.

### జలుబు, స్వల్ప జ్వరంతో వైద్యుడి వద్దకు..

కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆదివారం హిమశ్రీ జలుబు, స్వల్ప జ్వరంతో బాధపడింది. దీంతో తల్లిదండ్రులు ఆమెను బస్వాపురంలోని స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు సంపత్ వద్దకు తీసుకెళ్లారు. వైద్యుడు హిమశ్రీ చేతికి క్యాన్యులా పెట్టి ఇంజక్షన్ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇంజక్షన్ ఇచ్చిన కొద్దిసేపటికే హిమశ్రీకి రియాక్షన్ వచ్చి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడినట్లు వారు పేర్కొన్నారు. పరిస్థితి విషమించడంతో వెంటనే ఆమెను ఆటోలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఈసీజీ పరీక్ష నిర్వహించగా హిమశ్రీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### మద్యం సేవించి వైద్యం చేశాడని ఆరోపణ

తమ కుమార్తెకు వైద్యం చేసిన సమయంలో ఆర్ఎంపీ వైద్యుడు సంపత్ మద్యం సేవించి ఉన్నాడని హిమశ్రీ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఘటన అనంతరం ఖమ్మంలో పోలీసులు సంపత్‌ను బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించగా మద్యం సేవించినట్లు గుర్తించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై పోలీసుల అధికారిక నిర్ధారణ, వైద్యపరమైన నివేదికలు వెలువడాల్సి ఉంది.

### పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించి పోలీసులు ఆర్ఎంపీ వైద్యుడు సంపత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. విద్యార్థిని మృతికి ఇంజక్షన్ కారణమా? వైద్యంలో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా? ఇతర వైద్యపరమైన కారణాలు ఉన్నాయా? అనే అంశాలపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. వైద్య పరీక్షలు, పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### కుటుంబంలో విషాదం

హిమశ్రీ ఆకస్మిక మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చదువులో ముందుకు సాగాల్సిన తమ కుమార్తె ఇలా మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. విద్యార్థిని మృతితో బస్వాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## పలువురు మృతికి సంతాపం తెలిపిన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 11** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో పాతిమాపూర్ గ్రామనికి చెందిన కాసు థామస్ రెడ్డి, నందిగామ మండలం వీర్లపల్లి గ్రామనికి చెందిన పొన్న పాపిరెడ్డి, అలాగే కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో కమ్మదానం భీమమ్మ తదితరులు అనారోగ్య సమస్యతో ఈరోజు మృతి చెందిన కారణంగా వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెళ్లి వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమం తీగపూర్ సర్పంచ్ జయప్రద జగన్ మోహన్ రెడ్డి, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, మాజీ కౌన్సిలర్లు చింటుప్రతాప్ రెడ్డి, గోపాల్ గౌడ్,లింగధన సర్పంచ్ నాగిళ్ళ వెంకట్,ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య, పోమాల్ పల్లి స్వప్న భూపాల్ రెడ్డి,తుపుగడ్డ తండా సర్పంచ్ థౌర్య,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులుయాదవ్ క్రిష్ణయ్య,మధుసుదన్ గౌడ్ మాజీ ఎంపిటిసి యాదయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి,సుదర్శన్ గుప్త, తిరిపతి,సహదేవ్,భైర్కాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,ఉప సర్పంచ్ మధు సుధన్ గౌడ్, సుదర్శన్ గుప్త,చిన్నరామస్వామి,కృష్ణయ్య,జంగయ్య నర్సింలు,గుత్తి పండు సుకుమార్ రెడ్డి, గోపాల్ గౌడ్ బాలావామి మంగలి శ్రీను, భరత్,సతీష్ హరీష్ అంజయ్య, శ్రీశైలంయువకులు తదితరులు పాల్గొన్నారు.

## బార్బర్ ఖాతా నుంచి రూ.98 వేల మాయం

- గుర్తుతెలియని వ్యక్తుల ఆన్‌లైన్ మోసం కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు,

**షాద్ నగర్ నియోజకవర్గ సి.కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 10:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన బార్బర్ ఖాతా నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ.98 వేల నగదును ఆన్‌లైన్‌లో బదిలీ చేసి మోసానికి పాల్పడ్డారు బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మంగలి చెన్నయ్య,తండ్రి దివంగత మంగలి అంజయ్య, వృత్తిరీత్యా బార్బర్ షాప్ నిర్వహిస్తున్నాడు. కాగా 01-07-2026న తన బ్యాంకు ఖాతా నుంచి గుర్తుతెలియని ఖాతాకు రూ.98,000 బదిలీ అయినట్లు గుర్తించాడు ఈ లావాదేవీకి సంబంధించిన ఖు= ×ఱ: 618201319628గా ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు తనకు తెలియకుండా గుర్తుతెలియని వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా నగదును బదిలీ చేసి మోసం చేశారని బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నగదు ఏ ఖాతాకు బదిలీ అయింది, లావాదేవీకి పాల్పడిన వ్యక్తులు ఎవరు అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు

ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద లింకులు ఫోన్ కాల్స్ ఓటీపీలు బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# జై బోలో.. జైల్‌భరో..!

- హక్కుల కోసం రోడ్డెక్కిన కార్మిక, కర్షకులు.
- జైల్‌భరోతో దద్దరిల్లిన భద్రాచలం..
- భారీ రాస్తారోకోతో స్తంభించిన రాకపోకలు
- పోలీసులు--కార్యకర్తల మధ్య తోపులాట.. పలువురి అరెస్టు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 10,** కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున రోడ్డెక్కారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలంలో నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద భారీ రాస్తారోకో నిర్వహించడంతో రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. సుమారు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, విజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అరెస్టు చేసిన నాయకులను భద్రాచలం పోలీస్‌స్టేషన్‌కు తరలించగా, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని జైల్‌భరో కార్యక్రమాన్ని కొనసాగించారు.

కార్మిక హక్కులపై దాడిని సహించం: ఏజే రమేష్

సీఐటీయూ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మికులను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి కల్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల హక్కులపై దాడిని సహించేది లేదని, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని రమేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాలకు విరామం ఉండదని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం.బి. నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి, సీఐటీయూ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, కొలగాని రమేష్, ఐద్వా పట్టణ అధ్యక్షురాలు జీవనజ్యోతి, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సున్నం గంగ, పట్టణ కన్వీనర్ కుంజ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు సతీష్‌బాబు, భూపేంద్ర, ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ రవీంద్ర, సీఐటీయూ నాయకులు అనుకోజు నరసింహాచారి, చాట్ల శ్రీనివాసరావు, ఎస్కే జాకీర్, మార్బుల్ చంటి, స్కీం వర్కర్లు చంద్ర, లీల, వెంకటలక్ష్మి, లలిత, ఐద్వా నాయకులు లీలావతి, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జైల్ భరో



**ఆగస్టు (10) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

నాగలి గిద్దలో కార్మికుల నిరసన అరెస్ట్ చేసిన పోలీసులులి

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు

నాగల్ గిద్ద మండలం: కార్మిక కర్షకులు హక్కులను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, సిఐటియు మండల నాయకులు గణపతి అన్నారు. జైల్ భరో కార్యక్రమంలో భాగంగా నాగలి గిద్దలో నిరసన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. 29 లేబర్ కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా మార్చడం ప్రజలకు పూర్తిగా విరుద్ధమని అన్నారు. గ్యాస్ ధరలు, నిత్యవసర సరుకులు ధరలు పెంచి పేదరికం ఇంకా పెంచుతున్నారని చెప్పారు. కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ కొరతతో యువత అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, వి బి జి రామ్ జి పేరుతో ఉపాధి కూలీలను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సేవలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నిర్మలా, సంగిత, సవితా, సురేఖ, జ్యోతి, అల్ వేణీ, విద్యావతి, రుక్మిణీ, తూకరం, సాయి, దాస్, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు

## వరుణదేవుడి కరుణ కోసం వరుణ యాగం.. - - సీఎం, ఎమ్మెల్యేల ప్రత్యేక ప్రార్థనలు

**నాగార్జునసాగర్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు యాగంలో పాల్గొన్నారు**



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిది** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు, చెరువులు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగార్జునసాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కుందూరు జానారెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -- పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు మరియు తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు...

# ఇంచు భూమి కూడా పోనివ్వ



- ఇప్పటి వరకు ఒకలెక్క - నేనొచ్చాకా ఒక లెక్క
- ఆపద అంటే అర్థరాత్రైనా వస్తా
- పేదల జోలికొస్తే ఖబడ్దార్!
- రాజేంద్ర నగర్ పోలీసులకు హెచ్చరిక
- పేద ప్రజల జోలికొస్తే మిమ్మల్ని కూడా లోపలేయిస్తా
- రాజేంద్రనగర్ భూబాధితులకు టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భరోసా

**రాజేంద్రనగర్: సి కె న్యూస్** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రాంతంలో కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అండగా నిలిచారు. తమ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియా మరియు వారికి వత్తాసు పలుకుతున్న పోలీసుల తీరుపై మల్లన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాధితులకు ధైర్యం చెబుతూ, వారి హక్కుల కోసం తాను ఎందాకైనా వెళ్లడానికి వెనుకాడబోనని స్పష్టం చేశారు.

**పోలీసులకు సీరియస్ వార్నింగ్: "కోర్టు ఆర్డర్ గౌరవించకుంటే బోనులో నిలబెడతాం"**

సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని మల్లన్న గుర్తు చేశారు. అయినప్పటికీ, రాజేంద్రనగర్ పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా మరియు పక్కనే ఉన్న విల్లా యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని, గుండాలతో జతకట్టి పేదలను వేధిస్తున్నారని,పోలీసులే గుండాలను పెట్టి ప్రజలను కొట్టడం, ఇళ్ల నుంచి తరిమేయడం వంటి కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.కోర్టు తీర్పును ధిక్కరించి పోలీసులు భూముల్లోకి వస్తే, వారి పేర్లను వీడియో తీసి పెట్టాలని, స్వయంగా తానే వారిపై హైకోర్టులో కేసులు వేయిస్తానని హెచ్చరించారు.ప్రజలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి రాజీ పడాలని ఒత్తిడి చేసే అధికారులను రేపు పొద్దున దోషులుగా నిలబెడతామని రాజేంద్రనగర్ పోలీసులను హెచ్చరించారు.

**"ఇంచు భూమి కూడా పోనివ్వను"**

బాధితులతో ముఖాముఖి మాట్లాడిన మల్లన్న, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు.మీ భూమిలో నుంచి ఇంచు భూమి కూడా పోనివ్వనని,నేను మీకు అండగా ఉన్నానని భరోసా ఇచ్చారు.పోలీసులు లేదా గుండాలు అర్ధరాత్రి వేళ వచ్చినా సరే, ఒక్క ఫోన్ కాల్ చేస్తే తాను రాత్రి 2 గంటలకైనా నేరుగా అక్కడికి చేరుకుంటానని హామీ ఇచ్చారు.ఈ పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైన్యం కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

గతంలో గౌలిదొడ్డి వద్ద పేదల భూములను కబ్జా చేయడానికి గుండాలు ప్రయత్నించినప్పుడు, తానే స్వయంగా వెళ్లి అక్కడ కట్టిన షీట్లను తన్ని పడేశానని మల్లన్న గుర్తు చేశారు. నేడు అక్కడ పేదలే రాజసం అనుభవిస్తున్నారని, అదే తరహాలో రాజేంద్రనగర్ పేదలకు కూడా న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

భూ సమస్యపై సైబరాబాద్ సీపీకి, హోమ్ సెక్రటరీకి మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు అందజేస్తున్నట్లు మల్లన్న తెలిపారు. బాధ్యులైన పోలీసులపై మరియు కబ్జాదారులపై చట్టపరమైన పోరాటం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోనని తెలిపారు.

# జైల్ బరో లేబర్ ఛలో

- కార్మిక కోడ్ల ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి,
- రోడ్డుపై కార్మికుల నిరసన



**ఆగస్ట్ 10 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో రైతులతో సంఘాలతో కలిసి ధర్నా నిర్వహించారు, వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోడ్లను వెంటనే రద్దుచేసి యధావిధిగా రైతులకు రైతు సేవలు కేంద్రాల ద్వారా ఎరువులు అందించాలని పట్టణ కేంద్రంలో రోడ్డుపై బఠాయించి నిరసన తెలిపారు, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలను కాపాడుతూ రైతుల నడివిరుస్తునది.అని అన్నారు లేబర్ కూడా వద్దు. రైతు కార్మికులమే ముద్దు అంటూ నీధానాలతో చేశారు, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి రైతుల డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నర్సయ్య, ఉపాధ్యక్షుడు దివాకర్, మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు కాశబోయిన పెద్ద భాస్కర్, ఉపాధ్యక్షులు సాయికుమార్, నాయకులు చౌదరి శ్రీనివాస్, నర్సింలు, ప్రవీణ్, నారాయణ, బిక్య నాయక్, రాజు, ఎల్లం, స్వామి, లక్ష్మి, సంధ్య, శ్యామల, నాగభూషణం, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు,

## పెద్ద శివనూర్ గ్రామంలో ఈగల దోమల పిచికారి,

- సీ వీ క పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యం,
- ప్రజల ఆరోగ్యంమే,
- సి వీ క భద్రత,



**ఆగస్ట్ 10 సీ కే న్యూస్ చేగుంట** :చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో గత నెల రోజులుగా సివిక పౌల్ట్రీ ఫామ్ పరిశ్రమతో గ్రామంలో నెలకొన్న ఈగల దోమల బెడదతో గ్రామంలో పెద్దల నుంచి మొదలుకొని చిన్నల వరకు అనారోగ్యాలకు గురి కావడంతో, అందుకుగాను సివిక పౌల్ట్రీ ఫామ్ యాజమాన్యాన్ని, గ్రామ ప్రజలు ఈగల బెడద నుంచి ప్రజలను రక్షించాలని వారికి మొరపెట్టగా వారు స్పందించి పరిశ్రమ చుట్టుపక్కల, మరియు గ్రామంలోనీ ప్రాంతంలో ఈగలు దోమల స్ప్రే పిచకారి చేయించడం జరిగింది, అందుకుగాను గ్రామ ప్రజలు ఎల్లప్పుడు గ్రామంలోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఇలాగే ప్రజలకు అందుబాటులో ఉండి అనారోగ్యాల పాలు కాకుండా చూడాలని వారిని కోరారు,

## పోడు సాగుదారులపై దాడులను ప్రతిఘటించాలి.

- ప్రజా వ్యతిరేక పాలకులపై తిరగబడాలి: సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా.
- ప్రజా చైతన్య యాత్రకు ఎమ్మెల్యే కోరం కనకయ్య మద్దతు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / టేకులపల్లి ప్రతినిధి, ఆగస్టు 10,**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై ప్రజలు తిరగబడాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

ఈ నెల 6న పినపాక నియోజకవర్గంలోని బయ్యారం నుంచి ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజుకు టేకులపల్లికి చేరుకుందని తెలిపారు. జిల్లాలో సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 14 వరకు యాత్ర కొనసాగుతుందని చెప్పారు.

పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి ప్రాంతంలో నూతన భూగర్భ బొగ్గు గనులు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల కల్పనలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.

టేకులపల్లి నుంచి సీతారాంపురం, కారుకొండ, హేమచంద్రపురం, ఎదురుగడ్డ మీదుగా యాత్ర కొత్తగూడెం చేరుకుంటుందని షాబీర్ పాషా తెలిపారు.

కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే కనకయ్య విమర్శలు

ప్రజా చైతన్య యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న యాత్రకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్మదిన వెడుకలు ఘనంగా,

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో





**ఆగస్ట్ 10 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, జన్మదిన వెడుకలు, చేగుంట పట్టణ కేంద్రంలొ కాంగ్రెస్ పార్టి నాయకులు ఆధ్వర్యంలో వెడుకలు ఘనంగా నిర్వహించరు, ఈ కార్యక్రమం లొ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టి జిల్లా కార్యదర్శి బుడ్డ భాగ్య రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, కాషాబోయిన శ్రీనివాస్, అన్నం ఆంజనేయులు, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, నాయకులు చౌదరి శ్రీనివాస్, రఫీ, సోమా ప్రవీణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీర గంగాదేవి ఆషాడ మాసం బోనాల పండుగ

**శ్రీ వీర గంగాదేవి దేవాలయ కమిటీ చైర్మన్ గ్రామ మాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మీ శంబిరెడ్డి**



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామస్తులతో కలిసి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వీర గంగాదేవి అమ్మవారి బోనాల పండుగ నిర్వహించామని శ్రీ వీర గంగాదేవి ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ తొలిమాజీ సర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మీశంబి రెడ్డి అన్నారు ముందుగా గ్రామస్తులతో కలిసి అందరూ బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి జై వీర గంగాదేవి జై వీరన్న స్వామి జై గంగా జై గంగా అనే నామస్మరణంతో అమ్మవారికి వీరంరెడ్డి వారసులు అయిన తమ సొంత ఇంటి నుండి తొలి బోనం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు గ్రామంలో పాడిపంటలు బాగా పండాలని గ్రామస్తులకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని గ్రామంలో ఉన్న యువతి యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు రావాలని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు అదేవిధంగా అమ్మవారి సన్నిధికి దేవర పెట్టెను గ్రామంలో ప్రత్యేక ఊరేగింపు చేసి అమ్మవారి ఆలయంలో సమర్పించారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శశీబిరెడ్డి వీరం రెడ్డి రామకృష్ణారెడ్డి గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారుద

## తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి

- సుమారుగా లక్ష మంది ఉద్యమకారులకు న్యాయం చేయండి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం
- డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని , అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు . చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్ లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు మరియు మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు . తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్లు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు . సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 – 2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్ , మట్టి గురుమూర్తి , జిల్లా విజయ్ , రాకేష్ , భూక్య హరినాయక్ తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే మేఘారెడ్డి విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి** వనపర్తి, పెబ్బేరు సివరేజ్ ప్రాజెక్టులకు రూ.29.20 కోట్లు మంజూరు వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీల్లో మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.29.20 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో వనపర్తి మున్సిపాలిటీకి రూ.20 కోట్లు, పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.9.20 కోట్లు కేటాయించారు.

వనపర్తి పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు సివరేజ్ ప్రాజెక్టు మంజూరు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్యలు తీసుకుని ప్రాజెక్టులకు ఆమోదం కల్పించారు.

స్వచ్ఛ భారత్ మిషన్ (ఎదీవీ) 2.0 కింద, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూావీ) విధానంలో ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుందని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రాజెక్టు పూర్తయితే ఇళ్లు, వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే మురుగునీటిని శాస్త్రీయంగా సేకరించి, సివరేజ్ వ్యవస్థ ద్వారా తరలించి శుద్ధి చేసే సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పట్టణ పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.







**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 10.**వలిగొండ పట్టణ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గౌరవ మాజీ ఎమ్మెల్యే సుజల దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం భువనగిరి నియోజకవర్గం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అభివృద్ధి కోసం పనిచేసిన గౌరవనీయులు పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వలిగొండ జడ్పిటిసి చైర్మన్ మొగుళ్ళ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు,సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరకంటి వెంకటరెడ్డి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి,వలిగొండ మాజీ ఎంపిటిసి పల్సశీ రమేష్,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్,కొమురెల్లి సంజీవరెడ్డి, మోటే నరసింహ సర్పంచ్,ఛుడిగే లింగస్వామి,ఆవుల నరసింహ మాజీ సర్పంచ్,గంగారం రమేష్, ఆకుల ఎంకన్న,కీసర్ల సోమిరెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,ఐటి పాముల సత్యనారాయణ నాయకులు, కొండూరు వెంకటేశం, బొల్లు కృష్ణ, సోమనబోయిన సతీషు, సోమనబోయిన రమేష్,బాలేశ్వర్, బలుగూరి నరేష్ రెడ్డి,పోలేపాక సత్యనారాయణ, పల్సశీ రాజు,ఎడవెల్లి శాంత్, కుమార్, ప్రభాకర్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూచిమల్ల సుధాకర్,కాసుల పెద్దలు,బుగ్గ మల్లేశం,ఉండాడి వెంకటేశం, సీత శంకర్,బెల్లి నరసింహ, ఓరుగంటి స్వామి, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి,ఎంకులు సోమిరెడ్డి,మద్దెల ధనంజయ్ ,కీసర్ల మల్లారెడ్డి ధోని,కుమార్, నవీన్,జాన్ రెడ్డి సతీష్, సుదర్శన్,కాశమల్ల శేఖర్ ,నానమాల ఉప్పలయ్య,చెవ్వ వెంకటేశం,బూడిద పాపయ్య,కూచిమల్ల నాగేష్, నాగేందర్,పాపయ్య,కుమార్, రమేష్, బత్తుల ఆంజనేయులు,గుండు శేఖర్,బూడిద రాజు,స్వామి కృష్ణ, నవీన్,మోసపల్లి వేములకొండ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న, కాసుల కృష్ణ ,కృష్ణ,లింగరాజు పెల్లి సర్పంచ్ బొడిగ లింగస్వామి మాజీ సర్పంచ్ బొడ్డు పెల్లి ఉమకృష్ణ నాయకులు కలిమేరా సుదర్శన్ గోపగోని నవీన్ మండల నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహణ చేపట్టాలి.



**ఆదిలాబాద్ జిల్లా, సి.కే న్యూస్ ప్రతినిధి**

విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామాల సందర్శన మరియు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలి.

స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి.

బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

సోమవారం బజారత్నూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, మరింత సమర్థవంతంగా పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. . పోలీస్ స్టేషన్ ఆవరణలోని వాహనాలను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామాలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా తదితర అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో పేకాట, మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపాలని సూచించారు.

వర్టికల్స్ విధానాన్ని అమలు చేస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలని, నకిలీ నంబర్ ప్లేట్లతో తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. విధుల్లో జవాబుదారితనం, క్రమశిక్షణతో పాటు నిబద్ధత తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ డి. రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై తిరంగా ప్రతి గుండెలో దేశభక్తి!

- హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి,
- ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుదాం,
- బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,



**షాద్ నగర్ నియోజకవర్గ సి.కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 10:**

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని శాద్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు

షాద్ నగర్ నియోజకవర్గంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశవ్యాప్తంగా జాతీయ స్ఫూర్తిని పెంపొందిస్తోందన్నారు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా దేశభక్తిని చాటుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.

తన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తన ఇంటిపై కూడా జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ప్రతి కుటుంబం తమ ఇంటిపై తిరంగాను ఎగరవేసి దేశ సమగ్రత ఐక్యత జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్యాట అశోక్,ఇస్నా శ్రీనివాస్,విట్యాల్ నరసింహ,మల్చం మురళి,మటం ఋషికేశ్,వినోద్ కుమార్,చెవుల భాస్కర్,నరసింహ, శ్రీహరి గౌడ్,మంగా విజయ్,రామకృష్ణ యాదవ్,కొత్త సతీష్,సందీప్ యాదవ్, సురేష్,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు ఆగస్టు10 (సి కే న్యూస్)**రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారం పెబ్బేరు గెస్ట్ హౌస్‌లో మంత్రిని కలిసి, శాలువాతో సత్కరించి పూలబోకే అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, నిరంతరం ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ు

## కానిస్టేబుల్ నాగరాజు,కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి....

అభినందించిన ఎస్ఐ వెంకటేష్ గౌడ్



**పెబ్బేరు ఆగస్టు10 (సి కే న్యూస్)**తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భాగంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో మూడు సంవత్సరాలుగా కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న నాగరాజు హెడ్ కానిస్టేబుల్ హోదాకు పదోన్నతి పొందారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహించిన కానిస్టేబుల్ నాగరాజు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ లభించింది.చాలా కాలంగా పదోన్నతి కోసం ఎదురుచూస్తున్న సిబ్బందికి ఈ అవకాశం రావడంతో పోలీసు సిబ్బందిలో ఆనందం నెలకొంది.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన నాగరాజును పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ అభినందించి, వారి భవిష్యత్ సేవల్లో మరింత బాధ్యతాయుతంగా పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ రావడం మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు విధుల నిర్వాహణలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా సోమవారం రోజున పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది ఆయన కి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

## డబుల్ బెడ్రూమ్ కాలనీకి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలి....

ఎస్ఐ కి వినతిపత్రం అందజేసిన బాధితులు



**పెబ్బేరు ఆగస్టు10 (సి కే న్యూస్)**డబుల్ బెడ్రూమ్ కాలనీ నుంచి పెబ్బేరు పట్టణానికి రాకపోకలు సాగించేందుకు సర్వీస్ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణించాల్సి రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.తాజాగా జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా డబుల్ బెడ్రూమ్ కాలనీకి సర్వీస్ రోడ్డు లేదా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని సోమవారం ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు.

## రేపల్లెవాడ గ్రామంలో మెగా వైద్య శిబిరం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సర్పంచ్ మడిపల్లి అంబికా రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, ఈ మెగా వైద్య శిబిరాన్ని రేపల్లెవాడ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు కంటి పరీక్షలు, మరియు షుగర్ పరీక్షలు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు ఈ మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన గ్రేస్ హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన రేపల్లెవాడ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# టీఐఎం డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 10,**భద్రాచలం: టీఐఎం డ్రైవర్లకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ భద్రాచలం డిపో కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో డిపో ఏఎం(టీ) విజయశ్రీ, ఆఫీస్ సూపరింటెండెంట్ విజయలక్ష్మికి మెమోరాండం సమర్పించారు.

గత ఏడాది సెప్టెంబర్‌లో రీజినల్ మేనేజర్ కార్యాలయంలో విజిలెన్స్, రీజినల్ అధికారుల సమక్షంలో జరిగిన చర్చల్లో టీఐఎం డ్రైవర్లకు మూడు మస్టర్లతో కూడిన డ్యూటీలు కల్పిస్తామని, ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోబోమని హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు తెలిపారు. హామీ ఇచ్చి 11 నెలలు గడిచినా అమలు కాలేదని, దీనిపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని పేర్కొన్నారు.

అలాగే 2023లో అమలులో ఉన్న టీఐఎం డ్రైవర్ల డ్యూటీ చార్ట్‌ను పునరుద్ధరించాలని, ఏడీసీలపై పనిభారం తగ్గించాలని, డ్రైవర్--కండక్టర్ చార్ట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. ఓటీ, స్పెషల్ ఆఫ్ డ్యూటీలు కల్పించడం, రాజధాని సర్వీసులకు అటెండర్లను కేటాయించడం, అవసరమైన సిబ్బందిని నియమించడం, మెకానికల్ సిబ్బందికి తగిన టూల్స్ అందించడం, మహిళా కండక్టర్లకు నెలకు మూడు రోజుల సెలవు ఇవ్వడం, నైట్‌అవుట్ సర్వీసులకు రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

డిపోలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మరో మెమోరాండం కూడా అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి ఏ. కృష్ణ, భద్రాచలం డిపో కార్యదర్శి జి. యుగంధర్, చైర్మన్ ఎం.ఎస్. రావు, వైస్ ప్రెసిడెంట్ ఏ. రాంబాబు, శ్రీరాములు, వి.వి. రావు, ఏ.వై. నారాయణ, స్వప్నకుమారి, కేవీ లూ తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, బహుజనుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి



**అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి......** కవ్వంపల్లిలిసత్య నారాయణ గారు

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో దళితులకు ఎక్కువ అవకాశం కల్పించాం – డీసీసీ డా నరేశ్ జాదవ్ స్రుఘుతీబ

ఆదిలాబాద్‌లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం విస్తృత సమావేశం

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎచీ+వా ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారు, జాతీయ కాంగ్రెస్ ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్ శ్రీ సిద్ధార్థ హితంబ్రే గారు, ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారు, డీసీసీ డా నరేష్ జాదవ్ గారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మొదటగా కలెక్టర్ చౌరస్తాలోని కొమరం భీం విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించి అక్కడి నుండి అంబేద్కర్ చౌరస్తా లో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలతో నివాళులర్పించి అక్కడి నుండి డప్పుల చప్పుడు తో ర్యాలీగా ఎచీ+వా గార్డెన్ లో వేదిక వద్దకు చేరుకున్నారు. వేదిక వద్ద చేరుకున్న వేరు బౌద్ధ సంప్రదాయంలో అంబేద్కర్ గారి విగ్రహం పూల తో నివాళులు అర్పించారు. నూతనంగా నియమించబడ్డ జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం కమిటీకి మరియు నూతనంగా నియమించ బడ్డ ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ విభాగ మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా డీసీసీ డా నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పరిపాలన పాలించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, సామాజిక న్యాయం, సమాన అవకాశాలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలు, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, సామాజిక సమానత్వం వంటి విలువలను ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్ప గా మార్చిందని గత ప్రభుత్వా పాలనలో అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం ముఖ్యంగా దళితులు, బహుజన వర్గాలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లు ఇచ్చిందని,రేషన్ కార్డు ల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణి,మహిళలకు ఫ్రీ బస్, చేయూత పెన్షన్ లు,అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నమాని పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోందని డీసీసీ డా నరేష్ జాదవ్ గారు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కూడా దళితులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని డీసీసీ డా నరేష్ జాదవ్ గారు తెలిపారు. డీసీసీ జనరల్ బాడీలో దళితులకు పెద్దపీట వేయడంతో పాటు, మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా దళిత నాయకులకు పార్టీ టికెట్లు కేటాయించడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు.

రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ విభాగం మరింత బలోపేతమై, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఆయన అన్నారు . గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎస్సీ విభాగాన్ని మరింత పటిష్టం చేసి, దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలనిఆదిలాబాద్ డీసీసీ ఎస్సీ విభాగ చైర్మన్ పరమేశ్వర్ గారికి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం, దళితుల హక్కుల కోసం ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ గారిని, అలాగే కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ గారిని డీసీసీ డా నరేష్ జాదవ్ గారు అభినందించారు.

ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం దళిత విభాగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జాతీయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఎస్సీ విభాగాన్ని పునర్నిర్మించి మరింత బలోపేతం చేస్తోందని తెలిపారు. దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

దళితులందరూ ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే బీజేపీకి గెలిచే అవకాశమే ఉండదని శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారు అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు దళితులను కాంగ్రెస్ పార్టీ వైపు చైతన్యపరిచే విధంగా గ్రామస్థాయి నుంచి విస్తృతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో దళిత కుటుంబాలను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ విధానాలను, సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న కృషిని వివరించాలని పిలుపునిచ్చారు.

ఆదిలాబాద్ జిల్లాలో దళితుల జనాభా 20 శాతానికి పైగా ఉందని, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేలా ఎస్సీ విభాగం నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీ విజయానికి దళిత ఓటర్లను సమీకరించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు దళితులు, మైనారిటీలు, గిరిజనులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాస్వామ్య, సామాజిక న్యాయ విలువలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు

ఈ సమావేశంలో వారి తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య గారు,బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ గారు,మాజీ డీసీసీ సాజిద్ ఖాన్ గారు, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారు,ఆసిఫాబాద్ ఇంచార్జి శ్యామ్ నాయక్ గారు, అదిలాబాద్ ఎస్సి డిపార్ట్మెంట్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సమతా సుదర్శన్ గారు,బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ గారు,ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కుంరం సత్యవతి కోటేష్ గారు, జైనథ్ మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి గారు,ఆత్మ డైరెక్టర్ లు కౌడాలా నారాయణ గారు, గిమ్మ సంతోష్ రావు గారు,సేవా దళ్ అధ్యక్షులు మోతి రామ్ గారు, మైనారిటీ అధ్యక్షులు షాహిద్ అలీ గారు, ఓబీసీ సెల్ అధ్యక్షులు అంబకంటి అశోక్ గారు, సెద్మకి ఆనంద్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిమ్మ దీపక్ గారు, చంద్రయ్య గారు, బ్రీజులాల్ గారు, బొల్లారం బాబన్న గారు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు మల్యాల కరుణాకర్ గారు, అక్తర్ అలీ గారు, దేవిదాస్ ఎష్ణుతీఎ గారు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి గారు, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ గారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



**గుడిహత్నూర్. సీకే న్యూస్** గుడిహత్నూర్: మండల కేంద్రంలోని హక్కా ఫార్మర్ కేంద్రంలో గత మూడు రోజులుగా ఐ.ూా్ా బస్తాలు వచ్చినప్పటికీ టోకెన్ నంబర్లు జారీ కాకపోవడంతో రైతులు ఎరువులు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యను సామాజిక కార్యకర్త, యువ నాయకుడు ఆడే జైపాల్ అన్న కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డా.జాదవ్ నరేష్ అన్న దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన నరేష్ అన్న గారు సంబంధిత అధికారులతో మాట్లాడి, రైతులకు ఇబ్బంది లేకుండా రేపటిలోగా ఐ.ూా్ా ఎరువులు పంపిణీ చేయాలని ఆదేశించారు.

అధికారులు కూడా దీనికి సానుకూలంగా స్పందించి రేపటిలోగా డిఏపీ బస్తాలు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ఇప్పటికే ఆందోళనలో ఉన్న రైతులు, ఎరువుల ఆలస్యం వల్ల పంటలపై ప్రభావం పడుతుందనే భయాన్ని ఆడే జైపాల్ అన్న వ్యక్తం చేశారు

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మరియు జిల్లా నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామానికి చెందిన ఆవులూరి ప్రతాపరెడ్డి గారు మరియు పొద్దుటూరు గ్రామానికి చెందిన డాక్టర్ కట్ట వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో అనారోగ్యం చేత మరణించడం జరిగింది. ఈరోజు వారి కుటుంబాలని పరామర్శించి వారి చిత్రపటాలకి పూల దండేసి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా నాయకులు మరియు చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి, కోరిపల్లి శ్రీను, చెన్నూరి నాగచారి, కొండా వెంకన్న, వేముల ఎల్లయ్య, ఉమ్మినేని లక్ష్మణరావు, రాయల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు, కోయిన్ని నరసింహారావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల త్యాగనిరతి తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం



**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి........**
బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్ర
అదిలాబాద్:– బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తల త్యాగనిరతి తోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రత్నపురం రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీలను సమీక్షించారు. ముందుగా బహుజన పితామహులైన మహాత్మా జ్యోతిబా పూలే, బాబాసాహేబ్ అంబేడ్కర్, మాన్యవర్ కాన్షీరాం చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించి అనంతరం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బహుజన పితామహులైన మహాత్మా జ్యోతిబా పూలే సావిత్రీబాయి పూలే త్యాగం , చత్రపతి సాహూజీ మహరాజ్ , బాబాసాహేబ్ అంబేద్కర్ త్యాగం వల్ల ఈ బహుజన ఉద్యమం నిలబడి ముందుకు సాగిందని ఆ తదనంతర కాలం లో మాన్యవర్ కాన్షీరాం గారి త్యాగం వల్ల బహుజన ఉద్యమం ఫలితాల వైపు సాగిందని మహానాయకులు ఆలోచించిన రాజ్యాధికారం సాధ్యమైందని , ఆ తరువాత బహుజన్ సమాజ్ పార్టీ అదినాయకురాలు బెహన్ జీ గారి త్యాగం వల్ల మాత్రమే ఈ ఉద్యమం నిలబడిందని అన్నారు. మనం కూడ ఈ త్యాగాలతో కూడిన నాయకత్వం ను స్ఫూర్తిగా తీసుకొని బెహన్ జీ గారి నాయకత్వం లో మనం త్యాగం నిజాయితీ నిబద్ధత తో కూడిన పని విధానం ద్వారా ప్రజలను రాజకీయ చైతన్యవంతం చేసి తద్వారా అమ్ముడు పోనీ సమాజం గా మార్చి సామ్రాట్ అశోకుడి కాలం నాటి సమతా సమాజం ను తీసుకువస్తమని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజలను మతం పేరుతో కులం పేరుతో విడదీసి ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బహుజనుల ఐక్యత , బహుజన కులాల్లో అమ్ముడు పోని స్వభావం ద్వార మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని అన్నారు. అందుకోసం మనం బెహన్ జీ నాయకత్వంలో పార్టీ ని బూత్ కమిటీ వరకు నిర్మించాలని అన్నారు. పార్టీ అంతర్గత నిర్మాణాలే ఉద్యమానికి పట్టుకొమ్మలని , బహుజన ఉద్యమం ద్వారా మాత్రమే ప్రజలు రాజకీయ చైతన్యం పొందుతారని ఆ చైతన్యం ద్వారా మాత్రమే అమ్ముడు పోని సమాజం ఆ సమాజ నిర్మాణం ద్వారనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కల్లెపెల్లి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సంపంగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కామిరే పోచెట్టి, అదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీహరి , బోథ్ అసెంబ్లీ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

## మాజీ మంత్రివర్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన ముదిగొండ మండల బీఆర్ఎస్ నాయకులు





**సి కే న్యూస్.**నందిగామ నియోజకవర్గంలో ఐతవరం స్వగ్రామంలో మాజీ మంత్రివర్యులు ఆప్కాబ్ మాజీ చైర్మన్ శ్రీ వసంత నాగేశ్వరరావు ని సోమవారం సాయంత్రం ముదిగొండ మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో వారు సన్మానించారు గత జ్ఞాపకాలను నాగేశ్వరరావు గుర్తు చేస్తూ దివంగత సామినేని ఉపేంద్రయ్య గారి సాన్నిహిత్యం లో సుదీర్ఘ కాలం పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఎక్కువ కాలం పనిచేసిన అనుభవం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసారు ఉపేంద్రయ్య గారు మంచి లీడర్ గా ఆ రోజుల్లో పేరు తెచ్చుకున్నారని ఆయనను ఈ సందర్భంగా కొనియాడారు 25 సంవత్సరాలకే తాను ఎమ్మెల్యే అయ్యానని 33 సంవత్సరాల వయసులో మంత్రిగా కొనసాగానని ఆప్కాబ్ చైర్మన్గా హోంశాఖ మరియు వ్యవసాయ సినీ ఆటో గ్రఫీ మంత్రిగా పనిచేసిని ప్రస్తుతం 82 సంవత్సరాల వయసులో ఆరోగ్యంగానే ఉన్నారు తన తనయుడు మైలవరం ఎమ్మెల్యేగా ఉన్నారని ప్రస్తుతం నేనున్న గ్రామంలో నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ( ఎస్సీ మహిళ నియోజకవర్గ)ని గెలిపించామని ఈ సందర్భంగా తెలియజేశారు నన్ను ఆప్యాయంగా పలకరించిన మీకు ధన్యవాదాలు అని మీరు ఎప్పుడు ఏ పని మీద వచ్చిన అందుబాటులో ఉంటానని చెప్పారు నాగేశ్వరరావు గారిని కలిసిన వారిలో ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సీనియర్ నాయకులు బంకా మల్లయ్య ఎడవల్లి లక్ష్మీపురం మరియు కట్టకూరు ఉప సర్పంచ్లు మల్లేపల్లి శంకర్ కొత్తపల్లిపద్మ నాగార్జున తదితరులు ఉన్నారు

## పొద్దుటూరు జిల్లా పరిషత్ ఉ మండల పరిషత్ హైస్కూల్లో చెత్తాచెదారాన్ని తొలగించిన

సర్పంచ్ మొగిలి కృష్ణయ్య



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వర్షాల ప్రభావం వలన పిచ్చి మొక్కలు గడ్డి చెత్తా చదరం ఉండటం వలన పాఠశాలలో చదువుకునే విద్యార్థులు క్రిమి కీటకాలు విష పురుగుల బారిన పడకుండా ఉండడం కోసం తక్షణం స్పందించిన ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య గ్రామపంచాయతీ సిబ్బందితో స్కూల్స్ పరిసరాలను శుభ్రపరిచి అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి గడ్డి మందును కొట్టిస్తున్న దృశ్య దీంతో పాఠశాలల ప్రాంగణం అంతా ఎంతో ఆహ్లాదకరంగా పరిశుభ్రంగా కనిపిస్తుంది ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గారు మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామ వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గోపా గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానం వేడుకలు

- పర్సగాని లక్ష్మణ్ గౌడ్ కుఘన సన్మానం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా పరిధిలోని గౌడ కులానికి సంబంధించిన అన్ని గౌడ అనుబంధ కమిటీలను ఏకం చేస్తూ గో పా గౌడ కుల సంఘం ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లాలో ఉన్నటువంటి ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు అందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

అందులో భాగంగా చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన పర్చగాని లక్ష్మణ్ (నాగులవంచ సొసైటీ డైరెక్టర్) మరియు దూసరి శ్రీరాములు గీత పని వారి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, బంధం నాగేశ్వరరావు, కార్మిక శాఖ అధ్యక్షులు బోనకల్ మండలం, మరియు పలువురు ప్రజాప్రతినిధులను గోపా సంఘం వారు మరియు రాష్ట్ర, జిల్లా మండల ప్రజా ప్రతినిధులు సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎందరో గౌడ సంఘ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని గౌడ సంఘం మొత్తం ఒకటే అని దీనికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు కోరారు.

ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన గోపా గౌడ సంఘం మొత్తానికి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు..

# రైతుకే యాప్ ఉచ్చు!

- యాప్‌తో ఎరువుల పంపిణీ.. మద్యం విక్రయాల సంగతేంటి?
- అన్నదాతకు ఆంక్షలు.. మద్యం విక్రయాలకు స్వేచ్ఛా?
- యూరియా, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలులో
- యాప్‌తో రైతులకు తిప్పలు
- రైతులపై నిబంధనలు.. మద్యం విక్రయాలపై ఎందుకీ మినహాయింపు?

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 11 2026:** రైతు అంటేనే దేశానికి అన్నం పెట్టే వ్యక్తి.. కానీ అదే రైతు తన పంటను పండించేందుకు అడుగడుగునా నిబంధనలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. విత్తనం నుంచి ఎరువు వరకు ప్రతి దశలోనూ రైతు వివరాలు నమోదు చేయడం, యాప్‌లలో వివరాలు పొందుపరచడం, ఈకేవైసీ చేయించడం వంటి ప్రక్రియలు అమలు చేస్తున్న ప్రభుత్వం.. రైతు పండించిన పంటను అమ్ముకునే సమయంలో మాత్రం రైతుకు అనుకూలంగా అదే స్థాయిలో సాంకేతిక వ్యవస్థ ఎందుకు అందుబాటులోకి తీసుకురావడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు తదితర వ్యవసాయ అవసరాల కొనుగోలులో యాప్ ఆధారిత నమోదు, ఈకేవైసీ వంటి ప్రక్రియలు అమలులో ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. పంటకు అవసరమైన సమయంలో ఎరువు కోసం వెళ్లిన రైతు ముందుగా తన వివరాలను నమోదు చేయించుకోవాల్సి రావడం, సాంకేతిక సమస్యలు తలెత్తితే మరింత సమయం వేచి ఉండాల్సి రావడం ఇబ్బందికరంగా మారుతోందని అంటున్నారు.

### పంట పనులు వదిలి ఎరువుల కోసం పడిగాపులు

వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో రైతులు పొలాల్లో ఉండాల్సి ఉంటుంది. వర్షాలు, వాతావరణ పరిస్థితులను బట్టి ఎరువులు వేయాల్సిన సమయం మారుతుంది. అలాంటి కీలక సమయంలో ఎరువు కోసం దుకాణాలు, పంపిణీ కేంద్రాల వద్దకు వెళ్లి యాప్ నమోదు, ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాల్సి రావడం వల్ల రైతుల సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా వృద్ధ రైతులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తక్కువగా ఉన్న రైతులు యాప్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. సర్వర్ సమస్యలు, వేలిముద్రలు సరిపోకపోవడం, ఇతర సాంకేతిక సమస్యలు ఎదురైతే ఎరువు తీసుకోవడానికి మరింత సమయం పడుతోందని పేర్కొంటున్నారు.

ఎరువుల అక్రమ నిల్వలు, పక్కదారి మళ్లింపు, అధిక ధరల విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం సాంకేతిక విధానాలను తీసుకురావడాన్ని తాము వ్యతిరేకించడం లేదని రైతులు అంటున్నారు. అయితే అక్రమాలను అరికట్టే క్రమంలో నిజమైన రైతు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

### ఎరువులకు ఇన్ని నిబంధనలు.. లిక్కర్‌కు ఎందుకు లేవు?

ఇదే సమయంలో రైతులు మరో ప్రశ్నను ప్రభుత్వ ముందుకు తీసుకొస్తున్నారు. వ్యవసాయానికి అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేసే రైతుకు యాప్, ఈకేవైసీ వంటి నిబంధనలు అమలు చేస్తున్నప్పుడు.. మద్యం విక్రయాల విషయంలో ఇదే తరహా విధానం ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు.

“పంట పండించడానికి అవసరమైన ఎరువు కొనుగోలు చేసే రైతు ఎవరో తెలుసుకోవడానికి యాప్, ఈకేవైసీ అవసరమైతే.. మద్యం కొనుగోలు చేసే వ్యక్తి వివరాలను నమోదు చేయడానికి ఎందుకు ఇలాంటి విధానం లేదు?” అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

రైతు వ్యవసాయం కోసం కొనుగోలు చేసే ఎరువులపై ప్రభుత్వం ఇంతటి పర్యవేక్షణ ఏర్పాటు చేసినప్పుడు.. మద్యం విక్రయాల విషయంలో కూడా ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకమైన విధానం తీసుకురావాలని వారు అంటున్నారు.

### రైతుపైనే నిబంధనల భారం ఎందుకు?

రైతు పంట సాగు ప్రారంభించినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాడు. విత్తనాల ధరలు, ఎరువుల ధరలు, పురుగుమందుల ఖర్చు, కూలీల ఖర్చు, సాగునీటి సమస్యలు, వాతావరణ పరిస్థితులు.. ఇలా ప్రతి దశలోనూ రైతుకు ఆర్థిక భారం పెరుగుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో ఎరువులు కొనుగోలు చేసేందుకు కూడా అదనపు ప్రక్రియలు ఎదుర్కోవాల్సి రావడం రైతులకు మరింత భారంగా మారుతోందని చెబుతున్నారు. “రైతుకు ఎరువు అందించడమే ప్రభుత్వ లక్ష్యమైతే.. ఆ ఎరువు కోసం రైతు ఇబ్బంది పడేలా నిబంధనలు ఎందుకు?” అని రైతులు నిలదీస్తున్నారు.

### నిబంధనలు ఉంటే అందరికీ ఒకే విధానం ఉండాలి

ప్రభుత్వం ఏదైనా వస్తువు విక్రయాలను నియంత్రించేందుకు సాంకేతిక విధానాలను తీసుకురావాలనుకుంటే అందరికీ ఒకే విధమైన ప్రమాణాలు ఉండాలని రైతులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయానికి అవసరమైన ఎరువుల కొనుగోలులో మాత్రమే రైతులను లక్ష్యంగా చేసుకుని నిబంధనలు అమలు చేయడం సరికాదని అంటున్నారు.

ఎరువుల అక్రమాలను అరికట్టడం, నిజమైన రైతులకు ఎరువులు అందించడం కోసం యాప్ విధానం అవసరమైతే.. అది రైతుకు ఇబ్బంది కలిగించకుండా సులభంగా ఉండాలని కోరుతున్నారు. యాప్ పనిచేయకపోయినా, ఈకేవైసీ సాంకేతిక సమస్య వచ్చినా రైతుకు ఎరువు అందకుండా చేసే పరిస్థితి ఉండకూడదని చెబుతున్నారు.

పంట అమ్మకంలోనూ రైతుకు సాంకేతిక రక్షణ కావాలి

రైతు పంట పండించేందుకు అవసరమైన ఎరువుల కొనుగోలును యాప్‌తో అనుసంధానం చేస్తున్న ప్రభుత్వం.. రైతు పండించిన పంటను విక్రయించే సమయంలో కూడా రైతు ప్రయోజనాలను కాపాడే సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

మార్కెట్‌లో పంటకు ఉన్న ధర, రైతుకు లభిస్తున్న ధర, వ్యాపారి కొనుగోలు ధర తదితర వివరాలు రైతుకు పారదర్శకంగా తెలిసేలా వ్యవస్థ ఉండాలని అంటున్నారు. ఎరువుల కొనుగోలులో రైతు వివరాలు నమోదు చేస్తున్నట్టే.. పంట విక్రయాల్లోనూ రైతుకు న్యాయం జరిగేలా డిజిటల్ పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు.

### రైతుకు సాంకేతికత అడ్డంకి కాకూడదు

యాప్‌లు, ఈకేవైసీ వంటి విధానాలు వ్యవసాయ రంగంలో పారదర్శకత కోసం ఉపయోగపడితే రైతులు స్వాగతిస్తారని చెబుతున్నారు. అయితే ఆ సాంకేతిక విధానాలు రైతుకు సౌకర్యంగా ఉండాలి తప్ప ఇబ్బందిగా మారకూడదని స్పష్టం చేస్తున్నారు.

ఎరువు కొనుగోలు చేసే రైతుపై నిబంధనలు పెట్టడం కంటే.. రైతుకు అవసరమైన సమయంలో ఎరువు అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత. రైతు పంట పండించేందుకు యాప్ తప్పనిసరి చేస్తే.. రైతు పండించిన పంటకు సరైన ధర లభించేలా కూడా అదే స్థాయిలో సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలి.

“ఎరువులకు యాప్.. ఈకేవైసీ ఉంటే.. లిక్కర్ విక్రయాలకు ఎందుకు లేదు?” అన్న రైతుల ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పడంతో పాటు, ఎరువుల కొనుగోలు ప్రక్రియను సరళీకరించి రైతుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు.




# కొడిచెర్లలో బోనాల పండగ

- కన్నులపండుగగా ప్రారంభమైన ఆషాఢ బోనాల మహోత్సవాలు
- అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలి
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ



**షాద్నగర్ నియోజకవర్గం సి కె ప్రతినిధి ఆగస్టు 10 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం లోని కొడిచర్ల గ్రామంలో మన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగ కోడిచెర్ల గ్రామంలో అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా ప్రారంభమైంది. గ్రామ దేవతలూ మైసమ్మ పోచమ్మల కు మహిళలు భక్తితో వండి సమర్పించే నైవేద్యం అమ్మ అమ్మవారికి సమర్పించి అమ్మవార్ల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూరు మండలంలోని కోడిచెర్ల గ్రామంలో గ్రామ సర్పంచి దయ్యాల నరసమ్మ తనయుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఈటమోని వెంకటమ్మ తనయుడు జంగయ్య ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ ఆడపడుచులు ఆధ్యాత్మిక నిష్టతో,భక్తిప్రపత్తులతో బోనాలను శిరస్సున ధరించి, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ ఆలయానికి చేరుకోనున్నారు. బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు లావణ్య మల్లేష్,జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ అమృత మోహన్ నాయక్,దన్నాడ జంగయ్య,నరసింహారెడ్డి,కళ్లెం మాణిక్య రెడ్డి,రాజు,బాబు రాజు నాయక్,మంగలి వినయ్ మాజీ డైరెక్టర్ చెన్నయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు
కొత్తపల్లి ఘటనలో ఇరు వర్గాలపై కేసులు నమోదు..

## రెండు వర్గాల ఇల్లు పక్క పక్కనే ఉండి మురుగు కాలువ విషయంలో కొట్టుకోవడం జరిగింది.

**మహబూబాబాద్ /కొత్తగూడ ::** సిద్ధబోయిన భాస్కర్ ని కొడవలితో దాడి చేయగా భాస్కర్ ఫిర్యాదు మేరకు మద్దెల నరసయ్య, మద్దెల అశోక్ , ఈసం బుచ్చమ్మ లపై కేసు నమోదు.



మద్దెల నర్సయ్య ఫిర్యాదు ప్రకారం తనను తన కొడుకును కర్రతో దాడి చేసి గాయపరిచినాడని ఫిర్యాదు చేయగా సిద్ధబోయిన భాస్కర్ పై కేసు నమోదు..



# ఓటు మాదే.. నాయకత్వం మాదే !

# ఏజెన్సీ పేరుతో మైదాన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన

## "మా ఓట్లు ఎన్ని? మా నాయకత్వం వేది?"

- ఏజెన్సీ పేరుతో మైదాన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన
- మైదాన గిరిజనుల హక్కులపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టత ఇవ్వాలి
- మైదాన గిరిజన నాయకుల ఆధ్వర్యంలో 'బంజారా సేవా దళ్' ఉద్యమ సంస్థ ఏర్పాటు
- గౌరవ అధ్యక్షులు రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నిక

**పోహరాఘడ్ వేదిక గా బంజారా సేవా దళ్ లోగో ఆవిష్కరించిన పీఠాధిపతి శేఖర్ మహరాజ్**





### రంగారెడ్డి జిల్లా - కడ్తాల్, కందుకూరు మండలాల నాయకుల హర్షం

రంగారెడ్డి జిల్లా కడ్తాల్, కందుకూరు మండలాలకు చెందిన బంజారా సేవా దళ్ నాయకులు పెద్ద సంఖ్యలో పోహరాఘడ్‌కు తరలివెళ్లి రాష్ట్ర కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో తమ ప్రాంతానికి చెందిన నాయకులకు కీలక బాధ్యతలు లభించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, బంజారా సమాజం మరియు మైదాన ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం భవిష్యత్తులో కూడా ఐక్యంగా, సమన్వయంతో మరియు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు.

### బంజారా సేవా దళ్ నినాదం

"మన బలం సామాజిక న్యాయం - మన లక్షం రాజ్యాధికారం"

అనే నినాదంతో బంజారా సేవా దళ్ రాష్ట్రవ్యాప్తంగా ముందుకు సాగుతుందని నాయకులు తెలిపారు.













## పోహరాఘడ్ వేదిక గా బంజారా సేవా దళ్ లోగో ఆవిష్కరించిన పీఠాధిపతి శేఖర్ మహరాజ్

పోహరాఘడ్: బంజారా సేవా దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు నేనావత్ అజయ్ నాయక్ మరియు పోహరాఘడ్ పీఠాధిపతి శేఖర్ మహారాజ్ మరియు గౌరవ అధ్యక్షులు: రామ్‌చందర్ నాయక్ , హన్మా నాయక్ వాంకడావత్ , ముడవత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పవిత్రమైన పోహరాఘడ్ మరెమ్మ యాడి దేవాలయం మరియు సేవాలాల్ మహారాజ్ మఠంలో బంజారా సేవా దళ్ రాష్ట్ర కమిటీ ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 150 మంది బంజారా సేవా దళ్ నాయకులు పోహరాఘడ్‌కు చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రఘురాం రాథోడ్ గారిని, అశోక్ రాథోడ్ ని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా శేఖర్ మహారాజ్ నాయకులకు కండువాలు కప్పి ఆత్మీయంగా స్వాగతం పలికి, నూతన రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సమాజం ఐక్యత, హక్కులు, ఆత్మగౌరవం మరియు అభివృద్ధి కోసం బంజారా సేవాదళ్ నాయకులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.మరెమ్మ యాడి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు, బంజారా సేవాదళ్ సంస్థ విజయవంతంగా కొనసాగాలని, బంజారా సమాజానికి మరింత సేవ చేసే శక్తి కలగాలని ప్రార్థించారు.

## మైదాన ప్రాంత ప్రజలకు అండగా బంజారా సేవా దళ్

ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నేనావత్ అజయ్ నాయక్ గారు మాట్లాడుతూ, తెలంగాణలోని మైదాన ప్రాంత గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరిగినా బంజారా సేవాదళ్ వారి పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బంజారా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు రఘురాం రాథోడ్ మాట్లాడుతూ, మైదాన ప్రాంత ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, భూమి, అభివృద్ధి మరియు రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. చట్టసభల్లో మైదాన ప్రాంత ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం లభించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, యువతను నాయకత్వం వైపు ప్రోత్సహించి, భవిష్యత్ తరాలకు బలమైన మార్గాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని రఘురాం రాథోడ్ తెలిపారు.

**బంజారా సేవా దళ్ రాష్ట్ర కమిటీ**

పోహరాఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించారు.

**రాష్ట్ర అధ్యక్షులు:** రఘురాం రాథోడ్ గారు ఏకగ్రీవంగా ఎన్నిక.

**వర్కింగ్ ప్రెసిడెంట్:** అశోక్ రాథోడ్.

**గౌరవ అధ్యక్షులు:**

1) రామ్‌చందర్ నాయక్,.
2) హన్మా నాయక్,
3) ముదావత్ కృష్ణ నాయక్.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు:**

1)నరేష్ నాయక్ వాంకడావత్,
2)ఖాత్రావత్ హన్మంతు నాయక్,
3) జటావత్ రవి నాయక్.

లి రాష్ట్ర ఉపాధ్యక్షులు: 1)రమేష్ నాయక్, 2)హరి నాయక్, 3) నేనవత్ వేణు నాయక్, 4) సురేష్ సింగ్ నాయక్, 5) నేనవత్ సీతారాం నాయక్.

**రాష్ట్ర కోశాధికారి:** రాజ్ కుమార్ నాయక్ కేతావత్

**అధికార ప్రతినిధి:** సురేష్ నాయక్ ఈస్లావత్

**రాష్ట్ర కార్యదర్శి:** 1)లక్ష్మణ్ నాయక్ వాంకడావత్, 2) నేనవత్ సిపాయి నాయక్.

**గౌరవ సలహాదారులు :** 1)ప్రతాప్ సింగ్ రాథోడ్,. 2)దేవ్ సింగ్ నాయక్,. 3)కిషన్ నాయక్.

**ఉద్యోగ సేవాదళ్ అద్యక్షుడు:**

1) జరుప్ల హరి నాయక్.

**ధర్మ జాగరణ సేవాదళ్:**

1)కిషన్ మహారాజ్.
2)దేవేందర్ మహారాజ్

**రైతు సేవాదళ్ :**

భీమ నాయక్.

**మీడియా విభాగం:**

1)ప్రభాస్ నాయక్ ఈస్లావత్.
2)తారాసింగ్ నాయక్.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బంజారా సేవా దళ్‌ను బలోపేతం చేసి, మైదాన ప్రాంత గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

**సి.కె. న్యూస్ ప్రతినిధి:** మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, నాయకత్వ అంశాలపై చర్చకు తెరలేపుతూ 'బంజారా సేవా దళ్' అనే ఉద్యమ సంస్థను ఏర్పాటు చేశారు.మైదాన గిరిజనుల ఓట్లు రాజకీయ పార్టీలకు అవసరమవుతున్నప్పటికీ.. తమకు తగిన రాజకీయ ప్రాధాన్యత, నాయకత్వ అవకాశాలు దక్కడం లేదని పలువురు గిరిజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు."ఓటు మాదే.. నాయకత్వం మాదే" అనే నినాదంతో మైదాన గిరిజనుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఏజెన్సీ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల మధ్య ఉన్న పరిస్థితుల నేపథ్యంలో మైదాన గిరిజనుల సమస్యలు, హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యంపై అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు."మా ఓట్లు ఎన్ని? మా నాయకత్వం ఏది?" అంటూ రాజకీయ పార్టీలను ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మైదాన గిరిజనుల ఓట్ల కోసం హామీలు ఇవ్వడం కాకుండా.. వారి సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.మైదాన గిరిజనుల సమస్యలను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు.. వారి హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు నిర్వహించాలనే లక్ష్యంతో బంజారా సేవా దళ్ను ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మైదాన గిరిజనుల సమస్యలను ప్రభుత్వం, రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.మైదాన గిరిజనుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి, విద్య, ఉపాధి వంటి అంశాలపై భవిష్యత్తులో మరింత విస్తృతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని బంజారా సేవా దళ్ నాయకులు స్పష్టం చేశారు.మైదాన గిరిజనుల హక్కుల కోసం ఏర్పడిన ఈ కొత్త ఉద్యమ సంస్థ భవిష్యత్తులో ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది? రాజకీయ పార్టీలు వారి డిమాండ్లపై ఎలా స్పందిస్తాయి? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.